RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 446 | ఎడిటర్: చింతల రామకృష్ణ | శనివారం, 17 ఆగస్టు, 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-

**మంచిమాట**

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.



- ఇండస్ట్రీ, సర్వీస్ రంగాల్లో విస్తరించే సత్తా గల నగరం...
- ఫోర్త్ సిటీ ఏర్పాటులో మీ విజన్ అద్భుతం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ ఫైర్మన్ యంగ్ లియూ
- హైదరాబాద్ లో పెట్టుబడులకు సానుకూలత

## త్వరలోనే హైదరాబాద్‌ను

# సందర్శిస్తా.....

ఢిల్లీ:

ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్



## బంగ్లాదేశ్‌లో హిందువులకు

# రక్షణ, భద్రత కల్పిస్తాం

ప్రధాని నరేంద్ర మోడీకి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఫోన్‌లో హామీ

న్యూ ఢిల్లీ ఆగష్టు 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీబంగ్లాదేశ్‌లో హిందువులకు, ఇతర మైనారిటీ వర్గాలకు రక్షణ, భద్రత కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోడీకి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ శుక్రవారం ఫోన్‌లో హామీ ఇచ్చారు. షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం యూనస్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయనకు, మోడీకి మధ్య జరిగిన తొలి ఫోన్ సంభాషణ ఇదే. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీలక బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుందని తాను పునరుద్ఘాటించినట్లు ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'జిఒబి ముఖ్య సలహాదారు ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ నుంచి ఒక టెలిఫోన్ కాల్ అందుకున్నాను.ప్రస్తుత పరిస్థితిపై అభిప్రాయాలు పంచుకున్నాం. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీలక బంగ్లాదేశ్‌కు భారత మద్దతును పునరుద్ఘాటించాను. బంగ్లాదేశ్‌లో హిందువులు, అన్ని ఇతర మైనారిటీలకు రక్షణ, భద్రతకు ఆయన హామీ ఇచ్చారు' అని మోడీ తన పోస్ట్‌లో తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీల భద్రత గురించి ప్రధాని మోడీ గురువారం తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆందోళన వెలిబుచ్చారు.

'ఒక పొరుగు దేశంగా బంగ్లాదేశ్‌లో పరిణామాల పట్ల ఆందోళనను అర్థం చేసుకోగలను. అక్కడ పరిస్థితి త్వరలో సర్దుకుంటుందని ఆశిస్తున్నా' అని మోడీ తెలిపారు.

# ఆకస్మిక తనిఖీ

- పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆకస్మిక తనిఖీలు

12 లో



**హైదరాబాద్**

హైదరాబాద్ లోని పలు ప్రాంతాలను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జర్నలిస్టు కాలనీలోని పాలపిట్ట సర్కిల్ పరిసర ప్రాంతాల్లో తిరిగి రహదారులపై ఉన్న ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేసిన గుంతలను పరిశీలించి స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రోడ్డు పునరుద్ధరణ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదే ప్రాంతంలోని వాటర్ లాగింగ్ పాయింట్ ను గుర్తించి సంపు నిర్మించడానికి అనువైన ప్రాంతాన్ని చూడాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. వర్షం కాలంలో అంటు వ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున.. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గార్బేజీ వనరబుల్ పాయింట్లపై (తరచూ చెత్త వేసే ప్రాంతాలు) ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.45, రోడ్ నం.70, గౌతంనగర్ బస్తీ, దీన్ దయాళ్ నగర్ బస్తీ, ఫిల్మ్ నగర్, పీఈటీ పార్క్ ప్రాంతాల్లో తరచూ చెత్త వేసే ప్రాంతాలు పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న %వాళీూ%, పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. పనితీరుపై వివరాలు ఆరా తీశారు. పారిశుధ్య కార్మికుల హాజరు తదితర వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే.. ఉన్నతాధికారులకు తెలియజేయాలని కార్మికులకు చెప్పారు.

పని వేళల్లో కార్మికులు తప్పనిసరిగా యూనిఫాం, హ్యాండ్ గ్లౌజ్ ధరించి.. రక్షణ చర్యలు పాటించాలన్నారు. అలాగే నగరంలో చెత్త ఎక్కువగా ఉత్పన్నమయ్యే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాంటి ప్రాంతాల్లో రెండు షిఫ్టుల్లో చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం.. పలు వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి నిల్వ సంపుల పనుల్ని పరిశీలించారు.

వర్షాకాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వాటర్ లాగింగ్ పాయింట్లలో సంపుల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. మొత్తం 140 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అనువైన స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగాఖైరతాబాద్ జోన్, జూబ్లీహిల్ సర్కిళ్లలో రూ. 20 కోట్లతో మొత్తం 11 ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులు నిర్మిస్తారు.

వర్షం కురిసే సమయంలో ఈ సంపుల్లో నీటిని సేకరించి.. అనంతరం సమీపంలో ఉన్న నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం వీటి పనులు వేగంగా నడుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఈఈ విజయ్ కుమార్, జలమండలి జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు సరైన వస్తువులు సప్లై చేయండి

# లేకపోతే తప్పిస్తాం

- సప్లయర్లను హెచ్చరించిన మంత్రి సీతక్క
- సప్లయర్లతో సచివాలయంలో సమావేశమైన మంత్రి సీతక్క



**హైదరాబాద్ :**

అంగన్వాడి కేంద్రాలకు నాణ్యత లేని వస్తువులు సరఫరా చేస్తే కాంట్రాక్టులను రద్దు చేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన గుడ్లు, వస్తువులు సరఫరా చేయండి.. లేకపోతే తప్పుకొండి.. లేనీ పక్షంలో తావే



## ప్రజావాణిలో వచ్చే అర్జీల్లో

# రెవెన్యూ సమస్యలే ఎక్కువ

హైదరాబాద్, ఆగష్టు 16 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 319 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 61, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 27, విద్యుత్ శాఖ కు సంబంధించి 81, ఆరోగ్యశ్రీ కి సంబంధించి 21, ఇతర శాఖలకు సంబంధించి 79 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఉపరాష్ట్రపతి కి ఘన స్వాగతం

హైదరాబాద్, ఆగస్టు 16 : రాష్ట్రంలో స్వల్పకాల పర్యటనకు గాను వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ దాన్కడ్ Dr . సుదేష్ దాన్కడ్ లకు శంషాబాద్ విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. ఉపరాష్ట్రపతి దంపతులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఉపరాష్ట్రపతి కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లారు.

# ఇస్రో మరో ఘనత

## శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా నింగిలోకి ఎస్ఎస్ఎల్వి డి3



శ్రీహరికోట ఆగష్టు 16: వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శుక్రవారం మరొక ఘనత సాధించింది. శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎస్ఎస్ఎల్వి డి3ని ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపింది. ఈ రాకెట్ ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం (ఇఒఎస్-08)ని ఇస్రో నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టింది. విపత్తుల సమయంలో ఈ ఉపగ్రహం కీలక సమాచారం పంపిస్తుంది. ప్రకృతి విపత్తులతో పాటు అగ్ని పర్వతాలను కూడా ఈ శాటిలైట్ పర్యవేక్షిస్తుంది. మొత్తం 17 నిమిషాల పాటు రాకెట్ ప్రయోగం సాగింది. ఈ ప్రయోగం అనంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'ఇఒఎస్-08తో ఈ మూడవ అభివృద్ధి ఫ్లైట్ ఎల్వి డి3 లక్ష్యాన్ని సాధించింది. ముందు నిర్ణయించిన ప్రకారమే నిర్దేశిత కక్షలో ఎస్ఎస్ఎల్విని రాకెట్ ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో ఎటువంటి మళ్లింపులూ లేవు' అని చెప్పారు. ఉపగ్రహం ప్రయోగ కొలమానాలు ప్రతిదీ పక్కాగా ఉందని సూచిస్తున్నాయని, భూ పరిశీలన ఉపగ్రహం, ప్యాసింజర్ ఉపగ్రహం ఎస్ఆర్-ఒ డెమోశాట్ నిర్దేశిత విన్యాసాల అనంతరం కక్షలోకి ప్రవేశపెట్టడమైందని ఆయన తెలియజేశారు. 'ఎల్వి డి3 ప్రాజెక్ట్ బృందానికి అభినందనలు. దీనితో ఈ మూడవ అభివృద్ధి ఫ్లైట్ ఎల్వి పూర్తి అయింది' అని సోమనాథ్ చెప్పారు. 'పరిశ్రమలకు ఎల్వి టెక్నాలజీల బదలీ ప్రక్రియలో ఉన్నా. అందువల్ల ఇది ఎల్వికి, ప్రయోగ నౌకకు శుభారంభం' అని ఆయన పేర్కొన్నారు. 'ఇది 100 శాతం జయప్రదం. ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్షలోకి ప్రవేశపెట్టడమైంది' అని సోమనాథ్ ఆ తరువాత విలేకరులతో చెప్పారు. ఇఒఎస్‌ను యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో అభివృద్ధి చేశారు. ఈ ఉపగ్రహంలో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ పేలోడ్ మిడ్ వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రారెడ్‌లో చిత్రాలు తీస్తుంది. ఈ శాటిలైట్ పంపించే సమాచారం విపత్తు నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు పని చేస్తుంది.

## ఒలింపిక్స్ లో పతకాలు సాధించిన వారిని

# సత్కరించారు .



న్యూ ఢిల్లీ ఆగష్టు 16 : పారిస్ ఒలింపిక్స్ తో భారత క్రీడారంగంలో మార్పులు వస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఒలింపిక్స్ క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు.

పతకాలు సాధించిన వారిని ప్రధాని మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడారు. ఒలింపిక్స్ విజేతలకు దేశ ప్రజలంతా జేజేలు పలుకుతున్నారని, క్రీడారంగానికి బడ్జెట్ లో ఏటా నిధులు పెంచుతున్నామని, భారత్ లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఒలింపిక్స్ పతకాలు సాధించాలని ప్రధాని మోడీ తెలిపారు.

## గ్రామాలలో ఆధ్యాత్మిక దేవాలయాలకు తన వంతు సహకారం

**–బిఆర్ఎస్ నాయకుడు ,సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములు గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:గ్రామాలలో ఆధ్యాత్మిక దేవాలయాల నిర్మాణానికి సిజిఆర్ ట్రస్ట్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చిమ్ములు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతన పోచమ్మ దేవాలయం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్య అతిథులుగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై పోచమ్మ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ముందు ముందు కూడా సిజిఆర్ ట్రస్టు ద్వారా గ్రామాలలో దేవాలయ నిర్మాణానికి ప్రత్యేక కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్ , దేవేందర్ రెడ్డి , సందీప్ గౌడ్ , పలుగు గోవర్ధన్ రెడ్డి , దేవాలయ కమిటీ చైర్మన్ ఎర్రోళ్ల శంకర్, యాదగిరి, గుండగల్ల వెంకటేష్ ,కే రమేష్ , పోతురాజు పోచయ్య, పోతరాజు శంకరయ్య, కాంతారావు ,పెద్దలు పాల్గొన్నారు.

## 78వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవ గాను లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ కి ప్రశంసా పత్రం

**–కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 78 స్వతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు కనబరిచిన ఉద్యోగులకు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వచ్ఛంద సేవా సంస్థల విభాగంలో విద్యారంగంలో విశిష్ట కృషి చేస్తున్న లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ కు ప్రశంస పత్రం మరియు మెమొంటోని బహుకరించారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వారి సేవలను గుర్తించి మున్సిపల్ కార్పొరేషన్ కి తన పేరు రికమెండ్ చేయడమే కాకుండా వారు చేస్తున్న అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు అన్ని విధాల సహకరించి ప్రోత్సహిస్తున్న 6 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మార్త వాణి ప్రసాద్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మరియు కార్పొరేట్ లు శ్రీరాములు కి, వెంకట రామయ్య కి, పావని కి ధన్యవాదాలు,ముఖ్యంగా 6 వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేపడుతున్న ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం కి ఎంతగానో సహకరించారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

## వాసవి దేవాలయంలో శ్రావణమాసం వరలక్ష్మి పూజలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. శ్రావణమాసం రెండో శుక్రవారం పురస్కరించుకొని సంగారెడ్డి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి లలిత సహస్ర పారాయణం చదివారు. వరలక్ష్మి దేవి వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు ముడులు అవసరం లేదు. నిచ్చలమైన భక్తి ఏకాగ్రత ఉంటే చాలు వరలక్ష్మీ వ్రతం ఎంతో మంగళకరమైందని ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కష్ట కటాక్షాలు కలిగి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. స్త్రీలు ద్వీర్యకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి అని తెలిపారు. వరలక్ష్మీ వ్రతం చేయడం వలన ఇంట్లో అందరికీ శుభం కలగాలని వరలక్ష్మీ వ్రతం సామూహికంగా చేస్తారు నైవేద్యం మహారథి సమర్పించుకొని భక్తులు అధిక సంఖ్యలో వాసవి దేవాలయంలో పాల్గొన్నారు.


## కేటీఆర్ దిష్టిబొమ్మను దానం చేసిన కాంగ్రెస్ నాయకులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా పట్టణంలోని మహిళలపై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ అనుచిత వాక్యాలకు నిరసనగా జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ శుక్రవారం దానం చేశారు. ఈ పీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ మాట్లాడుతూ. మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బస్సులో తిరిగేటటువంటి మహిళలకు ఎల్లిపాయలు కొలవడం, బస్సులో డాన్సులు చేయడం ప్రోగ్రాం పెట్టించుకోవడం అనేటువంటి అసభ్యకర వాక్యాలు కేటీఆర్ చేశారని మహిళలను ఇలా దూషించడం సరికాదని సంగారెడ్డి పిసిసిపి తుపాకీ అనంతకృష్ణ తెలిపారు. మహిళలను గౌరవించే మన తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతిని మర్చిపోయి మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతూ కేటీఆర్ చేసినటువంటి వ్యాఖ్యలు తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగుల రవి అనంత కృష్ణ తుపాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జార్జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మహిళలు సైతం పాల్గొని కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**–మంత్రి దామోదరకు విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహకు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు విజ్ఞాపన పత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రధానంగా మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నూతన పిహెచ్సిల ఏర్పాటుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## వడియారం గ్రామంలో క్రికెట్ టోర్నీ



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో,వడియారం గ్రామంలో,క్రికెట్ టోర్నమెంట్ జరిపించారు .ఈ క్రికెట్ టోర్నీ లో చేగుంట మరియు వడియారం ఫైనల్ కి వెళ్లడం జరిగింది. ఇరుజట్ల మధ్య మ్యాచ్ ఉత్కంటంగా సాగింది. ఇందులో చేగుంట జట్టు క్రికెట్ ఫైనల్ లో గెలవడం జరిగింది. వడియారం గ్రామం రన్నర్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా ,దేవరాజ్ ,కిట్టు ,నయ్ హుస్సేన్ ,స్వామి ,వెంకట్ ,శ్రీనివాస్ ,ఇతరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి చిత్రాన్ని టీ పొడితో అద్భుతంగా చిత్రించి

**–వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపిన రామకోటి రామరాజు**




గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్:శ్రావణంలోని వరలక్ష్మీ వ్రతం శుభ సందర్భాన్ని పురస్కరించుకొని టీ పొడిని ఉపయోగించి లక్ష్మీదేవి అపురూప చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపి తన ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు. మహిళలందరు కూడ వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని లక్ష్మీదేవి ఆశీస్సులు పొందుతారన్నారు.

## నిల్వ ఉన్న నీటిని ఉపయోగించరాదు

**–ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాశాఖాధికారి,**



సదాశివపేట,వాస్తవ తెలంగాణన్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గౌరవనీయులు ఎస్.వెంకటేశ్వర్లు జిల్లా విద్యాశాఖాధికారి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు వార్డులు తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని వాడకూడదంటూ సూచించారు. వారంలో ప్రతి శుక్రవారం ఇంటిలో ఉన్నటువంటి ట్యాంకులను, నీటి కుళాయిలను శుభ్రం చేసిన తర్వాత, నీటిని నిల్వ చేసి వాడుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ప్రతి రోజు చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాపయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ స్రవంతిభాస్కర ఫీల్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, సిఆర్పి రాజేశ్వర్,ఆశా వర్కర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు ప్రధానం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ మేనేజర్ నిర్మల నిజాయితీగా పనిచేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో చూపించిన చొరవను గుర్తించి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరు క్రాంతి సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు ఆమె శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవడం పై మేనేజర్ నిర్మల సంతోషం వ్యక్తం చేశారు.

## కాలి బిందెలతో నిరసన తెలిపిన మహిళలు



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముందర నిరసన చేపట్టిన ఘటన శుక్రవారం కొల్చారం మండలం నాయిని జలాల్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మిషన్ భగీరథ నీరు రాక గత నెల రోజుల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే నీటీ సదుపాయం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. తాగడానికి సైతం నీళ్లు లేక డబ్బులు వెచ్చించి తాగడానికి నీటిని కొనుగోలు చేస్తున్నామని వాపోయారు. నీరో రామచంద్రా"" అని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వ అధికారులు మా మొర ఆలకించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజువారి అవసరాలకు ననీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని, కనీసంబిపిల్లలను పాఠశాలకు పంపాలంటే నీళ్ళు లేక స్నానాలడం లేదన్నారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోస్తున్నప్పటికీ అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు

## వరలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన వనదుర్గా మాతా



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొనిజిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని వరలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు అమ్మవారిని తామర పువ్వులతో (కమలాలు) విశేషా అలంకరణ చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. వరలక్ష్మి వ్రతం రోజున మహిళలు అమ్మవారిని దర్శించుకోవడం వలన సకల శుభాలు, అష్ట ఐశ్వర్యాలు, సౌభాగ్యం ,సంతానము కలుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. తెల్లవారుజామునుంచి భక్తులు మంజీరా నదీ స్నానమాచరించి అమ్మవారిని దర్శించుకుని ఒడి బియ్యం పోసి మొుక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏడుపాయలలోభక్తుల రద్దీ నెలకొంది. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో, చైర్మన్ అన్ని ఏర్పాట్లు చేశారు..

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేయాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చూస్తే ఆనందంగా ఉంది కానీ ఇట్లా ఆశ జనకంగా వదిలేస్తే ఎలా ఉంటుందని ఆయన తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇస్తామని కట్టించి మధ్యలో వదిలేస్తే ఎలా ఉంటుంది తొందరలో వాటిని పూర్తిచేసి నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇస్తే బాగుంటుందని శ్రీధర్ కోరారు. వేల సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ లకు అప్లికేషన్లు వచ్చిన ఇట్లా నిరుపయోగంగా ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్లను తొందరగా పూర్తి చేసి ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ యువజన సమితి అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

## గ్యాస్ గోదాం భవనాన్ని తరలించండి

**–మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు పట్టణంలో జనావాసాల మధ్య గల ప్రభుత్వ హెచ్ పి గ్యాస్ గోదాం భవనాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ భేటీ అయ్యారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో గ్యాస్ గోదాం భవనం వరకు విస్తరణ జరుగుతుందని, దీంతో పాటు గోదాం పక్కనే గల పాత తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు కాబోతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిత్యం వందలాదిమంది ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తారని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిధిలోని రామేశ్వరం బండ శివారులో గ్యాస్ గోదాం కి స్థలాన్ని కేటాయించి తరలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి సూచనల మేరకు.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ను కలిసి ప్రతిపాదన అందజేశారు. రేషన్ డీలర్ల రాష్ట్ర మహాసభలకు హాజరు కండి..

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న పటాన్చెరువు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించ తలపెట్టిన రచ్చ సాయి సదస్సుకు హాజరు కావాలని కోరుతూ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన మొట్టమొదటి సంస్థ తరలిపోకుండా కాపాడండి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:జెన్కో అధికారులు సివిల్ డైరెక్టర్ అజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానందం లను కలిసి రామగుండం జెన్కో సంస్థ ఎట్టి పరిస్థితుల్లో మూసివేసి ఇక్కడి నుండి తరలించవద్దు అని విజ్ఞప్తి పత్రాన్ని కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ జెన్కో పరిశ్రమను రామగుండంలో మూసివేయడం వల్ల 300 ఉద్యోగుల కుటుంబాలే కాకుండా స్థానిక వ్యాపారాలు, పాఠశాలలు, రవాణా లాంటివి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. జెన్కో అంటేనే రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఏర్పడడానికి ఒక మూల స్తంభం. ప్రజలకు ఇది ఒక ఎమోషన్. జెన్కో లేకుండా రామగుండాన్ని ఊహించలేము. నిపుణులు చెప్పినట్టు ఒక 10 కోట్లు మరమ్మత్తులకు, యంత్రాలకు కేటాయిస్తే ఇంకో 5 ఏళ్లు ఫ్యాక్టరీ నడిచే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విద్యుత్ సంస్థ పెడతామని హామీ ఇచ్చిన సందర్భంగా ఆలోపు జెన్కో ని నడిపిస్తే కంపనీ కి, ఉద్యోగులకు, స్థానిక వ్యాపారులకు, ప్రజలకు మంచి జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియపై దృష్టి పెట్టి రామగుండం ఉద్యోగులు, ప్రజలకు త్వరిత న్యాయం చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశాను అని తెలియజేశారు. తదనంతరం జెన్కో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు కందుల సంధ్యారాణి కి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు బరుపాటి నారాయణ, కూర వెంకటేష్, తిప్పని కుమార్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం ..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు శుక్రవారం మెదక్ జిల్లా తూప్రాన్ లో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సి . హెచ్ . సి .జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కాచి చల్లార్చి నీరు తాగడంతో పాటు వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని చెప్పారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 46 వ్యాధిగ్రస్తులను పరిశీలించగా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఏ ఒక్కరికి లేవని 10 టైఫాయిడ్ కేసులు మాత్రమే కలవని వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి ప్రజారోగ్య రక్షణ పై పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రోగుల వివరాలను సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా వాట్సఅప్ ఏర్పాటు చేసి మండల అభివృద్ధి అధికారులకు సమాచారం అందించినట్లయితే గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ఆశ, ఏఎన్ఎం, సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారుప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత సంతృప్తికరంగా ఉన్నాయని తదుపరి లోటుపాట్లను సరిదిద్దుకోవడం గురించి మండల ప్రత్యేక అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారుపరిసరాల పరిశుభ్రత నీరు నిల్వ ఉండు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూసి నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో శానిటేషన్ లో భాగంగా దోమల లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వదలడంతోపాటు దోమల మందు పిచికారి చేసి తద్వారా వ్యాధులను నిర్మూలనకు చర్యలు తీసుకోవచ్చని చెప్పారు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని రోగులకు ఎటువంటివ్యాధులు సోకిన సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసినుందులను, అందించాలన్నారువిష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హిందూఐక్యవేదిక తలపెట్టిన బంద్ ని పాటించండి-ప్రజలకు కందుల సంధ్యారాణి అభ్యర్థన



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు నిరసనగా హిందూఐక్యవేదిక తలపెట్టిన బంద్ ని పాటించండి-ప్రజలకు కందుల సంధ్యారాణి అభ్యర్థన.

ప్రపంచ దేశాలలో సంఘటన ఏదైనా హిందూ మైనారిటీల హత్యలు సాధారణం అయిపోయాయి. ఒకప్పుడు భారత్ లో గుళ్ళు పగలగొట్టి, తగలబెట్టి హిందువులను ఊచకోత కోసినట్టే ఇప్పుడు బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుంది. అసలు అక్కడ గొడవలకు కారణాలకు హిందువులకు సంబంధం లేకపోయినా అవకాశం వచ్చినప్పుడల్లా హిందువుల మీద దాడులు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాలలో ఉన్న హిందువులు నిరసనలు చేస్తున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో 17వ తారీఖున హిందూ ఐక్యవేదిక బంద్ కి పిలుపునిచ్చాయి. దీనికి బీజేపీ పూర్తి మద్దతు తెలుపుతున్నది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని ప్రాంతాలలో బంద్ ని పాటించి ప్రమాద తీవ్రతను తెలియజేసేలా నిరసన వ్యక్తం చేయాలి అని వ్యాపారస్తులకు, పాఠశాలలకు, ప్రజలకు కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

## శంకర్‌పల్లి లో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రాలిచ్చే మహాలక్ష్మి మమ్మల్ని చల్లగా చూసి.. వరాలు ఇమ్మని వేడుకుంటూ మహిళలు పూజలు చేశారు. అమ్మ అనుగ్రహంతో ప్రతి ఇంటా సిరిసంపదలు చేకూరుతాయని నిర్వహించే వరలక్ష్మి వ్రతాలు శంకర్‌పల్లి మండలం, మున్సిపల్ పరిధిలో శుక్రవారం వైభవంగా సాగాయి. మున్సిపల్ పరిధిలో నీ విఠలేశ్వర ఆలయంలో సంతోషిమాతకు, పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో, బుల్కాపూర్ కాళికామాత ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. పలు కాలనీల ఇళ్లలో మొదలుకొని అన్ని వార్డుల ఆలయాల్లో భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. అమ్మవారికి స్వాగత సూచికగా ఇళ్లముందు మహిళమనులు ముగ్గులుపెట్టి మామిడితోరణాలతో వరలక్ష్మికి ఘనస్వాగతం పలికారు. మహిళలు మహాలక్ష్మిదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించివరలక్ష్మి వ్రతమహత్యాన్ని తెలుసుకున్నారు. ముత్తైదువులకు వాయనాలు ఇచ్చి పది కాలాల పాటు సుమంగళిగా ఉండే విధంగా ఆశీస్సులు అందుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మహిళ మణులు ఉదయం నుంచే పూజాది కార్యక్రమాలకు ఉపక్రమించారు. కలశానికి అమ్మవారి రూపంలో అందంగా అలంకరించి వరలక్ష్మీ వ్రత కథను చదివి పూజ నిర్వహించారు. కాగా స్థానిక ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పసుపు, కుంకుమలను మహిళలు వాయినంగా ఇచ్చుకున్నారు.

## మెదక్ లో భారీ వర్షం ..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు..మెదక్ పట్టణములోని శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.సుమారు రెండు గంటల పాటు కురిసిన వర్షానికి పట్టణంలోని సాయి నగర్ ఆటోనగర్, గాంధీనగర్ దాయరా వర్షపు నీరు చేరి జలమయమయ్యాయి. గాంధీ నగర్ లో వర్షం నీరు నివాస గృహాలకు ఇళ్లలో నీరు చేరాయి. మెదక్ – నర్సాపూర్– తూప్రాన్ రహదారి రోడ్లపై నీరు జలమయమయ్యాయి. గత మూడు రోజుల నుంచి ఎండ తీవ్రత వల్ల ప్రజల కు ఉక్కిరిబిక్కిరి చేసింది. నేడు సాయంత్రం కురిసిన వర్షానికి కాస్త ఉపశమనం కల్గింది. వర్షాకాలం ప్రారంభమై నుండి నేడు సాయంత్రం భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు కుంటలు వాగులు జల మామయ్యాయి. పట్టణములోని రాం దాస్ చౌరస్తా వద్ద నీళ్లు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. బాటసారాలుకు ఇబ్బందులు పడ్డారు. మెదక్ ప్రాంతంలో కురిసిన వర్షానికి చెరువులో పూర్తి స్థాయిలో నీరు చేరే అవకాశం ఏర్పడింది.

## సంగారెడ్డిలో ఘనంగా శ్రీ వరలక్ష్మి వ్రతాలు.



రంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణంలోని శ్రీ సహస్త్రర్జున క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మి వ్రతాలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ సహస్రర్జున క్షత్రియ సమాజ్ భవనంలో శుక్రవారం సుమారు 200 మంది సువాసిని మహిళలు వేద పండితుల వేద మంత్రోక్షణ రణాల మధ్య శ్రీ వరలక్ష్మి వ్రత శత్రువును నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు అమ్మవారిని దర్శించుకోవడం వలన సకల శుభాలు అష్ట ఐశ్వర్యాలు, సౌభాగ్యం, సంతానము కలుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు పళ్ళు వేద పండితుల మధ్య శ్రీ వరలక్ష్మి వ్రతము జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వాచనా లను చేసిన అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

## .నగర పంచాయతీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్. మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో, మాకు నగర పంచాయతీ వద్దని ,మైనారిటీకాంగ్రెస్ నాయకుడు , ,నదీమ్ చెప్పడం జరిగింది .నగర పంచాయతీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అని, చేగుంట మైనారిటీ యువ కాంగ్రెస్ నాయకుడు అభిప్రాయపడ్డాడు. నగర పంచాయతీ వాళ్ల ప్రజలకు చాలా సమస్యలు వస్తాయి అని ,ఎందుకంటే ఏ పని కావాలన్నా మున్సిపల్ చుట్టూ తిరుగుతూనే ఉండాలి, అంతేకాకుండా మార్కెట్లో అన్ని ధరల రేట్లు పెరుగుతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నదీమ్ , అన్నం సాయి,బృందం పాల్గొన్నారు..

## జంతువులను హింసిస్తే కఠిన చర్యలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. జంతువులను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జంతువుల పట్ల ప్రేమ చూపించాలని పేర్కొన్నారు. జంతువులను ఎక్కువగా పోషిస్తే అంతగా పశువర్ధక శాఖ అధికారులకు అభివృద్ధి గోవులను ఆవులను ఆల్కబిరువంటి సంస్థలకు అమ్మ రాదని ఆయన తెలిపారు. వివిధ గ్రామాలలో రైతులు పశువులను జంతువులను పెంచడం వల్ల వారికి ఆర్థిక అభివృద్ధి మేలవుతుందని ఆయన తెలిపాడు. రైతులు జంతువులపై ప్రేమగా చూపిస్తారుగా తప్ప వేరే వారు కూడా అలాంటి ప్రేమ చూపించాలని ఆయన తెలిపారు. చిన్నారులు, వృద్ధులు, బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో అధికారులు పశువర్ధక శాఖ అధికారులు అందరూ పాల్గొన్నారు.

## శంకర్ పల్లి లో నేడు బంద్ ర్యాలీ




శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్‌బీరంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల కేంద్రంలో శనివారం రోజు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై మరియు హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా శంకర్పల్లి లో బంద్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు శంకర్పల్లి హిందూ సంఘాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని వ్యాపారస్తులు విద్యాసంస్థలు హోటల్స్ అండ్ షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా బంద్ పాటిస్తూ ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొనాలని హిందూ సంఘాలు అన్నారు.

## హరీష్ రావు పై సీఎం వ్యాఖ్యలు సరికాదు:ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:మాజీ మంత్రి హరీష్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎమ్మెల్యే మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ జిల్లాలో విశేష స్పందన

**–ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ ద్వారా గ్రామస్థాయి నుండి కొత్త ఆవిష్కరణలు వెలికి రావడం సంతోషకరం**

**–స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మెదక్ జిల్లాలో ఘనంగా ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు..మెదక్ జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో , గ్రామ స్థాయి నుండి నూతన ఆవిష్కరణలను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ మంచి స్పందన తెచ్చుకుంది. ఈ ప్రాజెక్టు్ను గ్రామ స్థాయిలో విస్తరించేందుకు జిల్లా మరియు జిల్లా అధికారులు ఎంతో కృషి చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ప్రాజెక్టు్క రాష్ట్ర వ్యాప్తంగా 560 పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు వీటిలో 170 కి పైగా ఆవిష్కరణలు ఎంపికయ్యాయని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన 14 అప్లికేషన్లలో 09 మంది ఆవిష్కర్తలు రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ అయ్యాయి . అని వివరించారుఈ సెలెక్ట్ అయిన ఇన్నోవేటర్స్కి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించగా, ప్రతి ఒక్కరికీ 1000/– నగదు పురస్కారం జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అందించి ప్రోత్సహించామన్నారుఈ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామస్థాయి నుండి కొత్త ఆవిష్కరణలు వెలికి రావడం సంతోషకరం అని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించి పాల్గొనడం అనేది జిల్లా అభివృద్ధికి చాలా కీలకం. అని అన్నారు ఎంపికైన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడే విధంగా మారాలని ఆకాంక్షించారు.

## కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై కాంగ్రెస్ పార్టీ మహిళలు బగ్గుమన్నారు.మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో రాస్తారోకో నిర్వహించి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ బస్టాండ్ ముందు కేటీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేయడం.అనంతరం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్రీ బస్సు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక కెటిఆర్ మహిళపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆనాడు సునీత లక్ష్మారెడ్డి మహిళా కమిషన్ చైర్మన్ గా ఉన్న సమయంలో బండి సంజయ్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నోటీసు ఇచ్చి విచారణ చేయడం జరిగిందని గుర్తు చేశారు . ఇప్పుడు మీ పార్టీకి చెందిన నాయకుడు కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీరేం చేస్తున్నారు అంటూ ప్రశ్నిస్తూ గతంలో కూడా బీఆర్ఎస్ నాయకులు మహిళను కుక్కలు అని సంబోధించడం మనం చూసామని దీనిపై ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వైఖరి ఏంటో తెలియజేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్,నాయకులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం యాదవ్, రిజ్వాన్, అజ్మత్, నగేష్, సురేష్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు


## ఏడుపాయలను పరిశీలించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి..





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు.. మెదక్ జిల్లా శుక్రవారం ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఇటీవల కాలంలో ఏడుపాయల్లో జరిగిన దొంగతనం పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అక్కడి ఆలయ కమిటీ సిబ్బందితో మాట్లాడినారు అలాగే సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించినారు.ఆలయ ఈవో గారితో ఫోన్లో మాట్లాడి త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏడుపాయల రక్షణ, దొంగతనాల నివారణపై వచ్చే మంగళవారం చర్చించి ఆలయ పరిసర ప్రాంతాల పరిరక్షణకు దొంగతనాల నివారణల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి.ప్రసన్న కుమార్ మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి పాపన్నపేట్ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే వినతిపత్రం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి లోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలసి విజ్ఞప్తి చేశారు. పటాన్చెరువు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నిధులు కేటాయించాలని ఇట్టి పరిస్థితుల్లో మౌలిక సదుపాయాలకు ప్రధానంగా నిధులు కేటాయించాలని విన్నవించారు. ఇప్పటికే పలు నిర్మాణాలు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మంత్రికి తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని వాటికి వెంటనే అభివృద్ధి నిధులు కేటాయించాలని దామోదర రాజనర్సింహను కోరినట్లు ఆయన సర్వే గంగా పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గం లో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున నిధులు ఎక్కువగా కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా..

మొదటి పేజీ తరువాయి భాగం

యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది. హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు. నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను



చైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ చైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు.

ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ యాంగ్ లియూకి వివరించారు.

ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు. భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్ , సీబీజీ జీఎం జొ వూ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ (%ఎఫ్ట్రఎ ఖఅస్త్ర%), సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షో కూ సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్ , సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ (%ఎ ౯వవ%) తదితరులు పాల్గొన్నారు.

# 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు

ఉత్తమ నటుడు - రిషభ్ శెట్టి ( కాంతార)
ఉత్తమ నటి - నిత్య మీనన్ ( తిరచిత్రాంబలం), మానసి పరేఖ్ ( కఛ్ ఎక్స్ ప్రెస్ )
ఉత్తమ సహాయ నటుడు - పవన్ రాజ్ మల్హోత్రా (ఒరియా )
ఉత్తమ నటి సహాయ నటి - నీనా గుప్తా (ఉంచాయి)
ఉత్తమ దర్శకుడు - సూరజ్ బర్జాత్యా ( ఉంచాయి)
బెస్ట్ పాపులర్ ఫిల్మ్ - కాంతార (కన్నడ )
బెస్ట్ సినిమాటోగ్రఫీ - రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్ -1)
బెస్ట్ మ్యూజీషియన్ - శివ, ప్రీతమ్ ( బ్రహ్మాస్త్ర)
బెస్ట్ రీ రికార్డింగ్ - ఏఆర్ రెహమాన్ ( పొన్నియన్ సెల్వన్ 1)
బెస్ట్ కొరియోగ్రాఫర్స్ - జానీ మాస్టర్, సతీష్ కృష్ణన్ ( తిరుచిత్రాంబలం)
బెస్ట్ యాక్షన్ డైరెక్టర్ - అన్బరివు (కేజీఎఫ్ )
ఉత్తమ ప్రాంతీయ చిత్రం తెలుగు - కార్తికేయ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం తమిళ్ - పొన్నియన్ సెల్వన్ - 1
ఉత్తమ ప్రాంతీయ చిత్రం కన్నడ - కేజీఎఫ్ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం మళయాలం - సౌదీ వెళ్లక్క
ఉత్తమ ప్రాంతీయ చిత్రం ఒరియా - ధమన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం మరాఠీ - వాల్వీ
ఉత్తమ ప్రాంతీయ చిత్రం హిందీ - గుల్ మొహర్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం బెంగాలీ - కబేరీ అంతర్ధాన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం పంజాబీ - బాగీ డీ దీ

# అంగన్వాడి కేంద్రాలకు సరైన వస్తువులు సప్లై చేయండి లేకపోతే తప్పిస్తాం



మొదటి పేజీ తరువాయి భాగం

తప్పిస్తామని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, కోడి గుడ్లు నాణ్యత పెంపు కోసం సప్లై కాంట్రాక్టర్లతో మంత్రి సీతక్క, శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ తో కలిసి శుక్రవారం నాడు సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క అంగన్వాడి కేంద్రాలకు పేద పిల్లలు వస్తారని వారికి పోషకాహారం అందించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అందుకే అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయాలని తేల్చి చెప్పారు. నాణ్యమైన గుడ్లు సరఫరా చేయటం లేదని వార్తలు రావడంపై సప్లయర్ల వివరణ కోరారు. అంగన్వాడి సెంటర్లకు సంబంధించి విమర్శలు భరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా లేదని అందుకే సప్లయర్లంతా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ గుడ్లు ఆహార వస్తువులను సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన వస్తువులు సరఫరా చేయకపోతే ఒప్పందాలను రద్దు చేసుకొని కాంట్రాక్ట్ నుంచి తప్పిస్తామని మంత్రి హెచ్చరించారు. టిఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్ కుదుర్చు కున్న సప్లయర్లే ఇప్పటికీ కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారనీ, తాము సప్లయర్లను మార్చలేదనీ, అందుకేసప్లయర్లు మరింత శ్రద్ధతో మంచి గుడ్లను సరఫరా చేయాలనీ సూచించారు. మీ తీరు సరిగా లేకపోవడం వల్ల ప్రభుత్వం బదనం కావాల్సి వస్తుందని, తీరు మార్చకపోతే పక్కన పెట్టాల్సిన అవసరం వస్తుందని మంత్రి హెచ్చరించారు. నాసిరకం గుడ్లు సరఫరా చేస్తున్నారన్న వార్తలు ఎందుకు వస్తున్నాయని మంత్రి సప్లయర్లను ప్రశ్నించారు. అయితే ఏ ఒక్క అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్ల విషయంలో సమస్యలు ఉత్పన్నం కావట్లేదని, కేవలం టేక్ హోమ్ రేషన్ లో భాగంగా ఇంటికి తీసుకు వెళుతున్న గుడ్లవల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని సప్లయర్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లను ఇంటికి తీసుకెళ్ళిన తర్వాత సకాలంలో వాడకుండా చాలా రోజుల తర్వాత వినియోగించడం వల్ల గుడ్లు మురిగిపోతున్నాయని సప్లయర్లు తెలిపారు. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని, సప్లయర్లను మంత్రి ఆదేశించారు. సకాలంలో గుడ్లను వినియోగించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గాలి వెలుతురు సోకేలా అంగన్వాడి సెంటర్లలో గుడ్లను స్టాక్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. టేక్ హోమ్ రేషన్ కారణంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించేలా ఆ పథకంలో సంస్కరణలు తీసుకురావాలని మంత్రి చెప్పారు. అంగన్వాడీ టీచర్లు సిబ్బంది మరింత క్రియాశీలకంగా పనిచేయాలని, నాణ్యత లేని వస్తువులను రిజెక్ట్ చేయాలనీ, లేకపోతే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అయితే పెరిగిన రేట్ల కనుగుణంగా కోడిగుడ్ల రేట్లను పెంచాలని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్నట్లుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అంగన్వాడీ సప్లయర్లకు త్వరగా బిల్లు చెల్లించాలని సప్లయర్లు కోరగా... ధరలు పెంచేందుకు మంత్రి సీతక్క ససేమిరా అన్నారు. ఒప్పంద పత్రాల్లో కుదుర్చుకున్న నిబంధనలను కాదని ధరలు పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో అంగన్వాడీల బిల్లుల చెల్లింపు కోసం గ్రీన్ ఛానల్ ఉండేదని.. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని రద్దు చేశారని.. గత పది ఏళ్లలో పూర్తిగా ఈ వ్యవస్థ గాడి తప్పిందన్నారు. గాడి తప్పిన వ్యవస్థను సరైన మార్గంలో నడిపించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి సీతక్క తేల్చి చెప్పారు. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది తమను ఇబ్బందుల గురిచేస్తున్నారని, వారు చెప్పినట్టు నడుచుకోకపోతే తమపై తప్పుడు వార్తలు రాస్తున్నారని కాంట్రాక్టర్లు వాపోయారు. నిజంగా అవి తప్పు లేనప్పుడు తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు ప్రభుత్వం వెనకాడదని మంత్రి స్పష్టం చేశారు.

# ఘనంగా నాగేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు



నాగేష్ షెట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

సంగారెడ్డి జిల్లా

నారాయణఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాజీ జిల్లా ప్రణాళిక అధ్యక్షుడు నాగేష్ షెట్కార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మెదక్ జిల్లా రేగోడు మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర్ గుప్తా, గోడ్ల అశోక్, బేగరి మాణిక్యం,బండి రవి, బేగరి రవి , మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, వెంకటాపూర్ శంకరప్ప, హన్మంత్ పాటేల్ , సంజీవ్ దోరి తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# మోటకొండూరు లో ఘనంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఆగస్టు వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ ఎండి బురాన్, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, బిఆర్ఎస్ మండల నాయకులు వెంకటా చారి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, చందేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, దుర్సుగానిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దయాకర్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, జీవికపల్లి వెంకటేష్ , బొట్ల పాండు, కాదూరి ఎరేందర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగ మధు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొట్ల ప్రశాంత్, మండల నాయకులు బాల్ద లింగం, భూమండ్ల బీరయ్య, బొలగాని లక్ష్మి నారాయణ, నక్కీర్త ఉప్పలయ్య, కొంపెల్లి నరసింహ, పల్లపు మధు, బందెల శివ, వంగపల్లి నరేష్,వంగపల్లి సురేష్, కొండమడుగు వీరనర్సయ్య, బొట్ల నవీన్, బోగారం వీరేందర్, నాంపల్లి భాను మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాధమిక పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

## ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రశాంతమైన వాతావరణం కనిపించాలి
## ప్రజల భద్రత తో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం
## జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్








తిన పోలిస స్టెషన కాన్ఫరెన్స హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గారు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజిపీ గారికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగలా గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పెండింగ్ కేసులను త్వరతగతిలో పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,5ఎస్ అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను,ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్,మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్..

హైదరాబాద్: ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ లుగా ప్రమాణం చేశారు.. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటాలో వారు ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..



# ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్**

మంచిర్యాల : ఈనెల 18న ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# హర్షం వ్యక్తం చేసిన తాండా వాసులు

తమ తాండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డిని నాగిల్ గిద్ద మండలంలోని ఉమ్లా నాయక్ తండా వాసులు శుక్రవారం శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ పటేల్, శంకర్ ముదిరాజ్, సచిన్ పటేల్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, మిట్టు నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, తులసీరామ్, మోహన్, మారుతి, రమేష్ జాదవ్, తదితరులు ఉన్నారు.

# బెంగళూరులో ఉద్యోగం నుంచి తొలగించారని కంపెనీ సీఈవో పాస్‌పోర్ట్‌ను దొంగిలించిన వ్యక్తి

తన కంపెనీలో ఉద్యోగం నుంచి లేఆఫ్ కు గురైన ఉద్యోగి అమెరికా వీసా ఉన్న తన పాస్‌పోర్ట్‌ను దొంగిలించాడని బెంగళూరుకు చెందిన సదరు స్టార్టప్ సార్థి ఏఐ సీఈవో విశ్వనాథ్ ఝా అన్నారు. దీంతో స్టార్టప్ నిధులు సేకరించేందుకు విదేశాలకు వెళ్లే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. "నేను ఇప్పుడు కొత్త పాస్‌పోర్ట్ తీసుకున్నాను. కానీ నాకు ఇంకా అమెరికా వీసా రాలేదు" అని విశ్వనాథ్ తెలిపారు.

